



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 542 హైదరాబాద్  సంపాదకులు  బి.అనిల్ కుమాం 04- ఏప్రిల్ , 2025  పేజీలు : 16 వెల రూ.6/

# ఖురాన్ స్ఫూర్తిని విస్మరించిన వక్ఫ్ బోర్డు

**-హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ వ్యాఖ్య**

**-పాదరక్షలు విడిచి ఖురాన్‌లోని అంశాల పఠనం**

**-ఇబాదత్‌ఖానా స్వాధీనంలో జాప్యంపై అసహనం**



హైదరాబాద్, ఏప్రిల్ 3 : వక్ఫ్‌బోర్డు తీరును హైకోర్టు తప్పుబట్టింది. వక్ఫ్‌బోర్డు దివ్య ఖురాన్ స్ఫూర్తిని విస్మరించిందని, పేదల పక్షాన పనిచేయడం మానేసిందని ఆక్షేపించింది. హైదరాబాద్ పాతబస్తీలోని ఇబాదత్‌ఖానా(ఆధ్యాత్మిక కేంద్రం) నిర్వహణను ప్రత్యక్ష నిర్వహణలోకి తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తంచేసింది.

# తల్లీచెల్లి మోసం చేశారు.

**-దొంగ పత్రాలు సృష్టించి సరస్వతీ పవర్ షేర్లు బదిలీ చేసుకున్నారు**

**-వారిపై ప్రేమ, అభిమానాలు పోయాయి**

**-ఇప్పుడు గిఫ్ట్ ఇవ్వాలని అనుకోవట్లేదు**

**-ఎంవోయూ, గిఫ్ట్ డీడ్ రద్దు చేసుకున్నాను**

**-ఎన్సీఎల్టీలో జగన్ వాదనలు**





# 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్!

**-ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా**

**-హెచ్‌సీయూ 1600 ఎకరాల్నీ కలిపి ఏర్పాటు**

**-సింగపూర్ నైట్ సఫారీ, న్యూయార్క్**

**-సెంట్రల్ పార్కుల తరహాలో వసతులు**

**-హైదరాబాద్‌కే తలమానికంగా నిర్మాణం**

**-భాగస్వాములతో సంప్రదింపులకు యోచన**

**-ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు**

హైదరాబాద్, ఏప్రిల్ 3 : కంచ గచ్చిబౌలిలో ప్రపంచంలోనే అతి పెద్ద పర్యావరణ పార్కును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందా!? అక్కడి 400 ఎకరాల్లోనే కాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విస్తరించిన 1600 ఎకరాలనూ కలిపి సింగపూర్‌లోని నైట్ సఫారీ, న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్క్ తరహాలో 2000 ఎకరాల్లో అతి పెద్ద ఎకో పార్కును ఏర్పాటు చేయనుందా!?



# అధికారికంగా ప్రకటిస్తే 24 గంటల్లో బీసీ కోటా అమలు

**-కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు**

**రాష్ట్ర మంత్రి పొన్నం సవాల్**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : రాష్ట్ర ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్లు అమలు చేయొచ్చని చెబుతున్న బండి సంజయ్.. కేంద్ర మంత్రిగా అధికారిక ప్రకటన చేస్తే రాష్ట్రంలో 24 గంటల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపుతామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. ముస్లింలకు రిజర్వేషన్లు వద్దని వాదిస్తున్న బీజేపీ.. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు గురించి మాట్లాడాలని పేర్కొన్నారు. గురువారం ఆయన ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ భాగస్వామిగా ఉన్న కూటమి ప్రభుత్వం.. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఏపీలో ముస్లింలకు రిజర్వేషన్లు తీసేసిన తర్వాతే కేంద్ర మంత్రులు జీ కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్..



# సుప్రీంకోర్టు ఆదేశాలు పాటిస్తాం

**-న్యాయస్థానం కోరిన సమాచారమిస్తాం..**

**న్యాయం గెలుస్తుంది: మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు**

హైదరాబాద్, ఏప్రిల్ 3, కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామన్నారు. గురువారం ఈ మేరకు వీరిద్దరూ ఓ ప్రకటనను విడుదల చేశారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసముందని, న్యాయం గెలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. హెచ్‌సీయూలో ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించవద్దని ఐజీ (ఇంటెలిజెన్స్), సైబరాబాద్ కమిషనర్లను ఆదేశించినట్లు వివరించారు.



# ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు

**-ఏ ఎన్నికలు వచ్చినా మాకే పట్టం: కేసీఆర్**

**-పార్టీ నేతలతో ఎర్రవల్లి ఫాంహౌసలో భేటీ**

గజ్వేల్/మర్కుక్, ఏప్రిల్ 3: తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని, ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు తమ పార్టీకే పట్టం కడతారని ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని చెప్పారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలకు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులతో ఆయన సమావేశయమ్యారు.



# హైదరాబాద్ లో పలుచోట్ల వర్షం

హైదరాబాద్ లో పలుచోట్ల వర్షం కురుస్తోంది. వాతావరణంలో మార్పుల కారణంగా నగరంతో పాటు తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తోంది. హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, యూసుఫ్ గూడ, మాదాపూర్, కొండాపూర్, కూకట్ పల్లి, మియాపూర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, నిజాంపేట, ప్రగతి నగర్, బాచుపల్లి, మూసాపేట, సికింద్రాబాద్, బోయిన్ పల్లి, తిరుమలగిరి ఏరియాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ వర్షం కురుస్తోంది. గత కొన్ని రోజులుగా నగరంలో ఎండలు తీవ్రరూపం దాల్చాయి.

# ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు

**-ఏ ఎన్నికలు వచ్చినా మాకే పట్టం: కేసీఆర్**

**-పార్టీ నేతలతో ఎర్రవల్లి ఫాంహౌసలో భేటీ**

గజ్వేల్/మర్కుక్, ఏప్రిల్ 3: తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని, ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు తమ పార్టీకే పట్టం కడతారని ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని చెప్పారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలకు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులతో ఆయన సమావేశయమ్యారు. అంతా సమన్వయంతో పనిచేయాలని, ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అదిలాబాద్ భాధ్యతలను మాజీ మంత్రి జోగు రామన్నకు, కరీంనగర్ భాధ్యతలను కేటీఆర్‌తో పాటు గంగుల కమలాకర్‌లకు అప్పగించారు. కరీంనగర్ జిల్లా నుంచి భారీగా జన సమీకరణ చేయాలని సూచించారు.



10 లక్షల మందితో నిర్వహించే ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కేసీఆర్ సూచించారు.

# అధికారికంగా ప్రకటిస్తే 24 గంటల్లో బీసీ కోటా అమలు

**-కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు రాష్ట్ర మంత్రి పొన్నం సవాల్**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : రాష్ట్ర ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్లు అమలు చేయొచ్చని చెబుతున్న బండి సంజయ్.. కేంద్ర మంత్రిగా అధికారిక ప్రకటన చేస్తే రాష్ట్రంలో 24 గంటల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపుతామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. ముస్లింలకు రిజర్వేషన్లు వద్దని వాదిస్తున్న బీజేపీ.. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు గురించి మాట్లాడాలని పేర్కొన్నారు. గురువారం ఆయన ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ భాగస్వామిగా ఉన్న కూటమి ప్రభుత్వం.. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఏపీలో ముస్లింలకు రిజర్వేషన్లు తీసేసిన తర్వాతే కేంద్ర మంత్రులు జీ కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్.. తెలంగాణ గురించి మాట్లాడాలని హితవు పలికారు. ఏపీలో రంజాన్ మాసంలో ఉద్యోగులకు రిలీఫ్ ఇస్తే నోరెత్తని బండి సంజయ్.. తెలంగాణలో ఇస్తే మాత్రం రాద్ధాంతం చేశారని అన్నారు. బీజేపీ చేస్తే ఒప్పు.. కాంగ్రెస్ పార్టీ చేస్తే తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీ తాను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు 70శాతం ముస్లిం, మైనారిటీలకు ఈబీసీ రిజర్వేషన్లు అమలు చేశామని (వీడియో ప్రదర్శిస్తూ) మంత్రి పొన్నం గుర్తు చేశారు. దీనికి కేంద్ర మంత్రిగా బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీకి కేంద్రంలో, రాష్ట్రంలో వేర్వేరు నాల్కలు ఉన్నట్టు తెలుస్తోందన్నారు. కేంద్ర మంత్రులుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి.. బీసీ ప్రధాని



అని చెప్పుకునే మోదీని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల గురించి అడగాలని సూచించారు. అందులోనూ మైనార్టీలకు రిజర్వేషన్లు ఎలా ఇచ్చారని నిలదీయాలని డిమాండ్ చేశారు. అలా చేయలేని పక్షంలో ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ముస్లిం ల పేరుతో తెలంగాణలోని బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా బీజేపీ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలు పాటిస్తాం

**-న్యాయస్థానం కోరిన సమాచారమిస్తాం.. న్యాయం గెలుస్తుంది: మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు**

హైదరాబాద్, ఏప్రిల్ 3, కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామన్నారు. గురువారం ఈ మేరకు వీరిద్దరూ ఓ ప్రకటనను విడుదల చేశారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసముందని, న్యాయం గెలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. హెచ్‌సీయూలో ఆందోళన చేస్తున్న ౹విధ్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించవద్దని ఐజీ (ఇంటెలిజెన్స్), సైబరాబాద్ కమిషనర్లను ఆదేశించినట్లు వివరించారు.

**ఉద్యోగాలు రాకుండా చేసే కుట్ర**

అధికారంలోకి వస్తే.. హెచ్‌సీయూ భూములను కాపాడతామంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదమని పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల జోలికి వెళ్లడం లేదని, ఆ వర్సిటీకి చెందిన అంగుళం భూమిని సైతం తీసుకోవడం లేదని స్పష్టంచేశారు. హెచ్‌సీయూకు సంబంధం లేని భూముల విషయంలో విద్యార్థులను రెచ్చగొడుతున్నారన్నారని విమర్శించారు. ఫేక్ ఫొటోలు, వీడియోలతో సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ.. విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అలాంటి చర్యలను మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు హితవు పలికారు. పారిశ్రామిక అభివృద్ధి జరిపి, ఉపాధి అవకాశాలను పెంచాలన్న తపనతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుండగా ఆయనపై కేటీఆర్ వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. ఫేక్ ప్రచారాలతో పారిశ్రామిక అభివృద్ధిని అడ్డుకోవడం



ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు రాకుండా చేసే కుట్రలను మానుకోవాలన్నారు. కంచ గచ్చిబౌలిలోని 400ఎకరాలు ప్రభుత్వానివేనంటూ హైకోర్టు, సుప్రీంకోర్టు స్పష్టం చేశాయన్నారు. పాతికేళ్లుగా నిరుపయోగంగా ఉన్న భూముల్లో పిచ్చిమొక్కలు మొలిచాయని, బీఆర్ఎస్ ఫేక్ వీడియోల్లో ప్రచారం చేస్తున్నట్లుగా అక్కడేమీ లేదన్నారు. 2014-23వరకు 4,28,437 ఎకరాల భూమిని బీఆర్ఎస్ మాయం చేసిందన్నారు. బీఆర్ఎస్ వైఖరి దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. హెచ్‌సీయూ భూముల విషయంలో నాడు కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. ఉస్మానియా వర్సిటీ భూముల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించాలని బీఆర్ఎస్ ఆలోచన చేసిందన్నారు. 111జీవోను రద్దుచేసి, హిమాయత్‌సాగర్, గండిపేట జలాశయాల పరీవాహక ప్రాంతాన్ని నాశనం చేసింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు.

# 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్!

**-ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా**

**-హెచ్‌సీయూ 1600 ఎకరాల్నీ కలిపి ఏర్పాటు**

**-సింగపూర్ నైట్ సఫారీ, న్యూయార్క్**


**-సెంట్రల్ పార్కుల తరహాలో వసతులు**

**-హైదరాబాద్‌కే తలమానికంగా నిర్మాణం**

**-భాగస్వాములతో సంప్రదింపులకు యోచన**

**-ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు**

హైదరాబాద్, ఏప్రిల్ 3 : కంచ గచ్చిబౌలిలో ప్రపంచంలోనే అతి పెద్ద పర్యావరణ పార్కును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందా!? అక్కడి 400 ఎకరాల్లోనే కాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విస్తరించిన 1600 ఎకరాలనూ కలిపి సింగపూర్‌లోని నైట్ సఫారీ, న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్క్ తరహాలో 2000 ఎకరాల్లో అతి పెద్ద ఎకో పార్కును ఏర్పాటు చేయనుందా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే జవాబిస్తున్నాయి ప్రభుత్వ వర్గాలు. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివాదాన్ని పరిష్కరించి, భూముల విషయంలో ముందుకు వెళ్లేందుకు భాగస్వాములందరితో చర్చించడమే ధ్యేయంగా ముగ్గురు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉంటారు. హెచ్‌సీయూ ఎగ్జిక్యూటివ్ కమిటీ, ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, విద్యార్థి సంఘాల ప్రతినిధులు సహా భాగస్వాములందరితోనూ సంప్రదింపులు జరపనుంది. కమిటీని నియమించనున్న విషయాన్ని



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. అయితే, హెచ్‌సీయూ భూములు హైదరాబాద్‌కు అతి పెద్ద 'లంగ్ స్పేస్'గా ఉన్నాయని పర్యావరణవేత్తలు సహా పలువురు ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిని అలాగే ఉంచాలనీ వారు సూచించారు. ఈ నేపథ్యంలోనే, దానిని లంగ్ స్పేస్‌గా కొనసాగించడానికి అక్కడి 2000 ఎకరాల్లోనూ ఎకో పార్కును ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇందుకు సింగపూర్‌లోని నైట్ సఫారీ, న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్కు తరహాలో ప్రపంచంలో ఉన్న పర్యాటక ఆకర్షణలపై అధ్యయనం చేయించాలని భావిస్తోంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అంగీకరిస్తే.. ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా వర్సిటీకి చెందిన 1600 ఎకరాలనూ కలిపి 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి హైదరాబాద్‌కే తలమానికంగా తీర్చిదిద్దాలని భావిస్తోంది. హెచ్‌సీయూకు ఫోర్ట్ సిటీలో స్థలాన్ని ఇవ్వడమే కాకుండా భవనాలు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించాలని భావిస్తోంది. ఈ అంశాలన్నిటిపై భాగస్వాములతో మంత్రుల కమిటీ సంప్రదింపులు జరపనున్నట్లు తెలుస్తోంది.

## ఖురాన్ స్ఫూర్తిని విస్మరించిన వక్ఫ్ బోర్డు

**-హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ వ్యాఖ్య**

**-పాదరక్షలు విడిచి ఖురాన్‌లోని అంశాల పఠనం**

**-ఇబాదత్‌ఖానా స్వాధీనంలో జాప్యంపై అసహనం**



హైదరాబాద్, ఏప్రిల్ 3 : వక్ఫ్‌బోర్డు తీరును హైకోర్టు తప్పుబట్టింది. వక్ఫ్‌బోర్డు దివ్య ఖురాన్ స్ఫూర్తిని విస్మరించిందని, పేదల పక్షాన పనిచేయడం మానేసిందని ఆక్షేపించింది. హైదరాబాద్ పాతబస్తీలోని ఇబాదత్‌ఖానా(ఆధ్యాత్మిక కేంద్రం) నిర్వహణను ప్రత్యక్ష నిర్వహణలోకి తీసుకోవాలని ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తంచేసింది. ప్రస్తుతం ఇబాదత్‌ఖానా యాజమాన్యం అక్రమంగా కొనసాగుతోందని, దానిని స్వాధీనం చేసుకుని ప్రత్యక్ష నిర్వహణలోకి తీసుకోవాలని గతంలో హైకోర్టు ఆదేశించింది. కొత్త కమిటీని వేయాలని సూచించింది. ఆ కమిటీలో షియాఅక్బరీ, ఉసూలీ శాఖల నుంచి సమానంగా సభ్యులను నియమించాలని తెలిపింది. ఈ ఆదేశాలను వక్ఫ్‌బోర్డు అమలు చేయలేదు. కమిటీ సభ్యులు కొందరు రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ నగేశ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. వక్ఫ్‌బోర్డు ఖురాన్ స్ఫూర్తిని పాటించడం లేదని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఖురాన్‌లోని కొన్ని పేరాలను న్యాయమూర్తి పాదరక్షలు విడిచి చదివి వినిపించారు. రివ్యూ పిటిషన్‌ను కొట్టివేశారు.

# తల్లీచెల్లి మోసం చేశారు..



**-దొంగ పత్రాలు సృష్టించి సరస్వతీ పవర్ షేర్లు బదిలీ చేసుకున్నారు**

**-వారిపై ప్రేమ, అభిమానాలు పోయాయి**

**-ఇప్పుడు గిఫ్ట్ ఇవ్వాలని అనుకోవట్లేదు**

**-ఎంవోయూ, గిఫ్ట్ డీడ్ రద్దు చేసుకున్నాను**

**-ఎన్సీఎల్టీలో జగన్ వాదనలు**

హైదరాబాద్, ఏప్రిల్ : సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ షేర్ల బదిలీపై తన తల్లి వైఎస్ విజయలక్ష్మి, చెల్లి వైఎస్ షర్మిల మోసగించారని మాజీ సీఎం జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమకు తెలియకుండా షేర్ల బదిలీకి తప్పుడు తేదీలతో దొంగ పత్రాలు సృష్టించారన్నారు. తమకు తెలియకుండానే తమ పేరిట ఉన్న 51% వాటా బదిలీ చేసుకున్నారని, ఈ బదిలీ రద్దుచేసి తమ వాటా తమకే ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కో రుతూ జగన్, భారతి, వారి కంపెనీ క్లాసిక్ రి యాల్టీ హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్సీఎల్టీ)లో దాఖలు చేసిన పిటిషన్‌ను రాజీవ్ భరద్వాజ్, సంజయ్ పూరితో కూడిన బెంచ్ విచారణ చేపట్టింది. 'మా మధ్య సంబంధాలు బాగున్నప్పుడు ప్రేమ, అభిమానంతో సరస్వతీ పవర్‌లో షేర్లు బహుమతిగా ఇచ్చేందుకు ఎంవోయూ జరిగింది. సదరు ఎంవోయూ షరతులతో కూడిన ఒక ఒప్పందం. అక్రమాస్తులకు సంబంధించి సీబీఐ, ఈడీ కేసుల్లో భాగంగా ఈడీ ఆస్తులను అటాచ్ చేసిం ది. సదరు అటాచ్‌మెంట్లపై హైకోర్టు స్టేటస్ కో (యథాతథ స్థితి) విధించింది. సదరు ఆస్తులన్నీ విడుదలయ్యాక షేర్లు గిఫ్ట్‌గా ఇస్తానని ఒప్పం దం చేసుకున్న మాట వాస్తవం. ఒప్పందంపై సంతకం పెట్టలేదని నేను వాదించడం లేదు. సంతకం పెట్టాను. కానీ ఒప్పంద షరతులకు వి రుద్ధంగా తల్లి, చెల్లి వ్యవహరించారు. షేర్ల ప త్రాలు, షేర్ల బదిలీ పత్రాలు అన్నీ ఇప్పటికీ నా వద్దే ఉన్నాయి. భౌతికంగా గిఫ్ట్ ఇచ్చేవారి నుంచి తీసుకునే వారికి అది చేరినప్పుడు చట్ట ప్రకారం గిఫ్ట్ డీడ్ పూర్తవుతుంది. అసలు నేను గిఫ్ట్ ఇవ్వలేదు. బహుమతి నావద్దే ఉంది. ప్రస్తుతం గిఫ్ట్ ఇచ్చే ఉద్దేశం నాకు లేదు. నా తల్లి విజయలక్ష్మి పేరిట సరస్వతీ పవర్ షేర్ల బదిలీ అక్రమం. నా తల్లి చెల్లి పట్ల పక్షపాతం చూపిస్తోంది. నా తల్లి, చెల్లిపై ప్రేమ, అభిమానాలు పోయాయి. అందుకే షరతులతో కూడిన ఎంవోయూను, గిఫ్ట్ డీడ్ రద్దు చేసుకున్నా. ఈ పరిస్థితుల్లో షేర్ల బది లీ ప్రశ్నే తలెత్తదు. నాకు తెలియకుండా సరస్వ తీ పవర్ బోర్డు బదిలీ తీర్మానం ఎలా ఆమోదిస్తుంది? షరతులు ఉల్లంఘించినందున వాటి ని రద్దు చేసుకుంటున్నాను' అని జగన్ తరపున నిరంజన్ రెడ్డి తెలిపారు.

# హెచ్చీయు విద్యార్థుల అరెస్టులు అప్రజాస్వామికం

## -బీ ఆర్ ఎస్వీ - తీవ్ర ఆగ్రహం



అక్షర విజేత, తాండూరు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థి సంఘాలు కొనసాగిస్తున్న పోరాటాలపై ప్రభుత్వం దమనకాండ ప్రయోగించడం అప్రజాస్వామ్యమనీ,అక్రమ అరెస్టులను ఆపాలని బీ ఆర్ ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 400 ఎకరాలను వేలం వేయడం ద్వారా కార్పొరేట్ శక్తులకు లబ్ది చేకూరుస్తూ వేల కోట్ల రూపాయలను దండుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోన్నదని విమర్శించారు. ఆ భూముల జోలికి వెళ్లడమంటే ప్రభుత్వం తన పతనాన్ని కోరుకోవడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల్ని రక్షిస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి తీరు పచ్చి అవకాశవాదంగా ఉందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఏడో వాగ్దానంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. యూనివర్సిటీ భూములపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆల్ తాండూరు లోని ఎస్ఎఫ్ఎస్ఐ, ఇతర విద్యార్థి సంఘాల అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, ప్రజాతంత్ర శక్తులు కోరారు. విద్యార్థినిల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అవమానకరంగా ఉందని విద్యార్థులను అవమానకరంగా వేధించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో శాంతియుత వాతావరణం కల్పించాలని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# విద్యార్థులకు అందించే దుస్తులు సరైన కొలతలతో కుట్టాలి

## -మండల విద్యాధికారి, ఉపాధ్యాయ సంఘాలకు విజ్ఞప్తి

## -విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభ్యంతరాలు



అక్షర విజేత, తాండూరు

ప్రభుత్వం విద్యార్థులకు అందించే దుస్తులు సరైన కొలతలతో కుట్టాలని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. తమ పిల్లలను ప్రభుత్వం అందించే దుస్తులలో చూడలేకపోతున్నామని దానికి కారణము సరైన కొలతలు ఉపయోగించి కుట్టకపోవడం దుస్తుల నాణ్యత పాటించటం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వచ్చే అకాడమిక్ సంవత్సరం నుంచి అయినా దుస్తులను సరైన కొలతలతో కట్టించాలని తల్లితండ్రులు కోరుతున్నారు.

# ఏప్రియల్ 5న జరిగే నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు జయప్రదం చేయండి

## -సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్.

అక్షర విజేత ఖమ్మం :



మాజీ ఏమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు విజ్ఞాన కేంద్రం (బివికె) మరియు భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రియల్ 5వ తేదీ మొదటి శనివారం ఖమ్మం మంచికంటి హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, బివికె ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు.గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెలా ఫస్ట్ శనివారం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు.మెడికల్ క్యాంపు లో ప్రముఖ డాక్టర్లు పర్యవేక్షణలో బిపి, షుగర్ , మూర్ఛ వ్యాధి, మరియు పక్షవాతం, కంటి , ముక్కు, చెవి, గొంతు తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన విభాగం వైద్యులను పిలిచి ఉచితంగా పరిక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.వీరు సేవలను ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు.వైద్య పరీక్షలు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# టిడిపి నాయకులు చేబ్రోలు జనార్ధన్ రావుకు ఘన నివాళి.

## - నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,టిడిపి నాయకులు.



అక్షర విజేత బోనకల్ :

ఇటీవల మృతి చెందిన మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు జనార్ధన్ రావు (బుజ్జులు) దశదిశ కర్మ సందర్భంగా గురువారం ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ టిడిపి నాయకులతో కలిసి జనార్ధన్ రావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఒక నిబద్ధతగల నాయకుడిని కోల్పోయిందని,వారి మృతి పార్టీకి తీరని లోటు అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనేని రవికుమార్, సాధినేని హనుమంతరావు, భాగం రమేష్, మరీదు బరకయ్య, రావూరి మంగయ్య, తూము పురుషోత్తమరావు,వట్టి కొండ నవీన్, పారా వెంకటేశ్వరరావు,అజ్మీరా దనుజయ, బానోతు వెంకటేశ్వర్లు,తాళ్లురి, పిచ్చయ్య, గుడారి వెంకయ్య, కంచెటి వెంకటేశ్వర్లు,గుడిపూడి అప్పారావు,బెజ్జం రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలోనే వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తాం

## -వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల ఆకాంక్షను నేరవేర్చుతాం

## -రాష్ట్ర మంత్రి సీతక్క

అక్షరవిజేత మహబూబాబాద్

ప్రజా పాలన లోనే వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని,అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల యొక్క చిరకాల ఆకాంక్ష అయిన ఇళ్ల స్థలాల మంజూరు సమస్యను కూడా పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి సీతక్క పేర్కొన్నారు.గురువారం నాడు టీయూడబ్ల్యూజే ఐజేయు కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసన సభ్యురాలు,రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కకు ములుగు క్యాంప్ కార్యాలయంలో ఐజేయు సభ్యులు కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించినటువంటి వర్కింగ్ జర్నలిస్టులను అన్యాయాలకు గురి చేసినటువంటి దుస్థితి గత పాలకులదేనని,కెసిఆర్ కు వత్తాసు పలికే కొన్ని మీడియా యాజమాన్య సంస్థలతో కుమ్మక్కై మీడియా రంగాన్ని అనేక విభాగాలుగా విభజించి ఫోర్త్ ఎస్టేట్ అనే రంగాన్ని పూర్తిగా కనుమరుగు అయ్యే విధంగా వ్యవహరించిన తీరు నాటి పాలకుల పాపమేనని, కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇళ్ల స్థలాల మంజూరు,ఆరోగ్యశ్రీ ,హెల్త్ కార్డుల మంజూరు,వర్కింగ్ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో



విధి విధానాలు చేపడుతున్నామని,కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు చిరకాల ఆకాంక్ష కోరికైనా ఇళ్ల స్థలాల మంజూరుకు కచ్చితంగా తన వంతు కృషి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్కె సల్మాన్ పాషా,జిల్లా నాయకులు శెట్టి పరశురాం,మహమ్మద్ అజ్మీర్,మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,దేశ వెంకటేశ్వర్లు,మండల ప్రచార కార్యదర్శిలు తీగల ప్రేమ్ సాగర్,ఈక నరేష్,ఉబ్బని శ్రీహరి,గంగిశెట్టి రాకేష్ వర్మ,ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్,యూనియన్ నాయకులు చాపల శ్రీనివాస్,నాంపల్లి రాజ్ కుమార్,తాటిసుదర్శన్,బిక్షపతి,గట్టిసుధాకర్,అశోక్,దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన ఆకాష్ ను సన్మానించిన పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులు

అక్షర విజేత పెబ్బేర్

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం వై.శాగపుర్.ప్రగతి విద్యాలయం కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర గురుకులాల ఎంట్రన్స్ పరీక్షలో స్టేట్ 1వ.ర్యాంకు స్టేట్ 11వ. ర్యాంకులతోపాటు 50 లోపు ర్యాంకులు 13 మంది విద్యార్థులకు రావడం జరిగింది. విషయం తెలుసుకున్న వనపర్తి అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మండల శాఖకు వెళ్లి అప్రిసియేట్ చేసి ప్రోత్సహించమని తెలుపగా అక్కడికి వెళ్లి సన్మానించడం జరిగింది. మొత్తం 85 మంది విద్యార్థిని విద్యార్థులు గురుకులాల ఎంట్రెన్స్ పరీక్షలు రాస్తే 100% ఫలితాలు సాధించారు.స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన ఆకాష్ తో పాటు 50 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందాన్ని బీంసాగర్ సార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది పలువురు మాట్లాడుతూ మల్లొచ్చే సంవత్సరం లో కూడా మీరు ఇలాగే ర్యాంకులు సాధించి మన జిల్లా కి మండలానికి మన ఊరు కు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కొనియాడారు. అలాగే గతం లో ఇక్కడ చదివిన విద్యార్థులు పై చదువులకు వెళ్లిన దగ్గర కూడా తమ స్కూల్ పేరు చెప్పుకునేలా ఉన్నారని కరస్పాండెంట్ ఆనందం వ్యక్తం చేసారు.ఈ ర్యాంకుల పరంపర రావాలని వారు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు వనం రాములు బిఆర్ఎస్




పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, పెబ్బేర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రె స్వామి పెబ్బేరు మాజీ కౌన్సిలర్ ఎల్లారెడ్డి పెబ్బేరు మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దింటి వెంకటేష్, ఎద్దుల సాయినాథ్,ఎండి మజీద్,పెబ్బేరు మాజీ ఎంపిటిసి శివశంకర్ గౌడ్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్ బిఆర్ఎస్ నాయకులు తోమాలపల్లి వీరస్వామి మధు రాములు యాదవ్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు శాఖాపూర్ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు పరమేష్ నాయి, ఖలీల్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తూ పి డి యస్ యూ ఆధ్వర్యంలో నిరసన

## - వినయ్,అధ్యక్షులు పిడిఎస్ యు ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల.

అక్షర విజేత ఖమ్మం :

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని హైద్రాబాద్ సెక్రటేరియట్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేపడుతున్న విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని పి డి యస్ యూ ఎస్.ఆర్ఏబి.జి.యన్.ఆర్ కళాశాల అధ్యక్షులు వినయ్ ఉపాధ్యక్షులు నసీర్ కోశాధికారి అశోక్ అన్నారు. గురువారం అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా పి డి యస్ యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని, ఉస్మానియా యూనివర్సిటీ లో అప్రజాస్వామిక సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని పి డి యస్ యూ ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో సెక్రెటరియట్ కార్యక్రమంలో పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శి అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ లతో పాటు వామపక్ష విద్యార్థి సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని ఇది అప్రజాస్వామిక చర్య అని వారు అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కార్పొరేట్ సంస్థల నుండి వేల కోట్ల రూపాయల కమిషన్లు ఆశించి ప్రభుత్వ విశ్వవిద్యాలయాల భూములను వేలం వేసి నిర్ధాక్షణంగా అమ్ముకోవడాన్ని పి డి యస్ యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. భూముల రక్షణ




కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేపడితే విద్యార్థులపై లాఠీని జులిపించి విద్యార్థినీలు అని చూడకుండా జుట్టు బట్టి లాక్కుంటూ లాఠీలతో చితక భాదారని రేవంత్ రెడ్డి ఇదే అహంకారంతో క్రూరత్వాన్ని కొనసాగిస్తే విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఖమ్మంలో ముందస్తు పేరుతో అరెస్టు చేసిన పి డి యస్ యూ జాతీయ నాయకులు నామాల ఆజాద్, పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ఇతర జిల్లాలలో అరెస్ట్ చేసిన విద్యార్థులు సంఘ నాయకులను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ నిగ్నేష్ అభిరామ్ దినేష్ త్రినేష్ రఫీ నరేందర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 3వటౌన్ డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు మరియు ముఖ్యనాయకులతో సమావేశం

## -స్థానిక ఎమ్మెల్యే, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.

అక్షర విజేత ఖమ్మం :ι-

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం నగర పాలక సంస్థ డివిజన్ కార్పొరేటర్లతో సమావేశమైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి ఎనలేని సేవ అందించిందని ఆ సేవ అభివృద్ధి ఫలాలతోనే ఈనాడు దేశం నడుస్తుందని అది మరిచిన బిజెపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని ఏఐసీసీ బృహత్కర కార్యక్రమాన్ని తీసుకొని గ్రామ గ్రామాన, డివిజన్లో ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు నాయకులు జాతీయ జెండాను చేత బోని జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! యాత్ర పేరుతో పాదయాత్ర చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి అంబేద్కర్ ఆశయాలను నీరుగారుస్తూ మహాత్మా గాంధీ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వారి పరిపాలన కొనసాగుతుందని కుల మత వర్గం వర్ణం పేరుతో అల్లర్లు సృష్టించి ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని ఇలాంటివి తిప్పి కొట్టడానికే ఈ యాత్ర ఉద్దేశమని ఈ



దేశానికి భావితరాలకు మంచి జరగాలని వారి భవిష్యత్ కు ఎప్పటినుంచో పునాదులు పడాలని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈ సభ ముఖ్యంగా ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు 3 వ టౌన్ ఇంచార్జి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు కమర్తపు మురళీ,గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవిప్రసన్న, జిల్లా ఇంటుక్ అధ్యక్షులు కొత్తా సీతారాములు,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ, నల్లపు శ్రీనివాస్,సముద్రాల శ్రీనివాస్, జాకీర్ హుస్సేన్, సాదే శంకర్,యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్ 3 వ టౌన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో అంకమ్మ జాతర ప్రారంభ

-కరపత్రాలను విడుదల చేసిన దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు.
-వృద్ధులు,చంటిపిల్లలు,వికలాంగుల సౌకర్యార్థం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు .





అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ,మహాలక్ష్మమ్మ,మద్దిరావమ్మల జాతర ప్రతి సంవత్సరం వైభవంగా జరిగే విషయం అందరికీ తెలిసిందే. ఆ క్రమంలోనే ఈ సంవత్సరం కూడా తల్లాడ మండల మాజీ ఎంపీపీ,మరియు అంకమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో ఈనెల 10,11,12,13,14 తేదీలలో గురు,శుక్ర,శని,ఆది,సోమవారలలో. ఐదు రోజులపాటు జాతర జరుగునని కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది.ఈ ఐదు రోజులు అమ్మవార్లకు వివిధ రూపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహణ జరుగును.అదేవిధంగా 12,13,14 తారీకుల్లో మహా అన్నదాన కార్యక్రమాలు జరుగును.ఈ జాతర మహోత్సవాలకు సుదూర ప్రాంతాల నుండి ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటారు.జాతర కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ముందస్తుగా దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ ఐదు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో ఎటువంటి అవాంతరనీయమైన సంఘటన లు తలెత్తకుండా చూడాలని,ఈ ఐదు రోజులు వృద్ధులకు,చంటి పిల్లలకు,మరియు వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి సౌకర్యార్థం ప్రత్యేక డెస్క్,ఏర్పాటు చేయబడిందని, అదేవిధంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెడికల్ క్యాంపు కూడా ఉంటుందని,భక్తులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని జాతర కమిటీ సూచించింది.జాతర ముగింపు రోజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని దేవాలయ కమిటీ సభ్యులను,జాతర కమిటీ వాలంటీర్స్ ను ఆయన ఆదేశించారు.జాతర ఏర్పాట్లను ముందస్తుగా ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంకమ్మ దేవాలయ కమిటీ సభ్యులుమారెళ్ళదేవేందర్,తుమ్మలపల్లివెంకటేశ్వరరావు,ే ఎరసానినరసింహరావు,దుగ్గినేనిసత్యనారాయణ,దొబ్బల( శీనివాసరావు,దొడ్డసాందీపులు,దిరిశాలవెంకటయ్య,శ్రీని వాసరావు,రాయలనరసింహారావు,మరియు జాతర కమిటీ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.






# రెండు లక్షల 60 వేల రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

అక్షర విజేత పటాన్చెరువు



ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన సురేందర్ రావు కుమార్తె కీర్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 60 వేల రూపాయల విలువైన ఎల్ఓసి నీ కీర్తి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాణిక్ ప్రభు, శ్రీ రాములు, రాజన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి వేడుకలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్యాల మండలం, తాటిపెల్లి,రామన్నపేట,మానాల మరియు గొల్లపల్లె కురుమ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వరి పంట కోతల పై అవగాహన



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో గురువారం వరి పంట కోతలు పూర్తిగా పరిపక్వము చెందిన తర్వాతనే చేపట్టాలని క్షేత్ర స్థాయిలో రైతులకు వ్యవసాయ అధికారులు తెలిపారు.దానవేని మహేష్ పొలమును సందర్శించి వరి పంట పూర్తిగా పరిపక్వం చెంది,ఎండిన తర్వాతనే వరి కోతలు చేపట్టాలని తెలిపారు.హార్వెస్టర్ ఆర్పిఎం 18 నుంచి 19 ఉండేటట్టు మరియు బ్లోయర్ తప్పనిసరిగా పనిచేసేటట్లు చూసుకోవాలని,కోత కోసిన ధాన్యమును మరి పొలంలోనే ఎండబెట్టుకొని వరి కొనుగోలు సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే చంద్ర దీపక్,వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ మంజుల,ఎన్ కారుణ్య కుమార్,కే శ్రీనివాస్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# మట్కా ఆడుతున్న వ్యక్తి బైండోవర్

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి



కాగజ్ నగర్ పట్టణంలో అక్రమ మట్కా కార్యకలాపాలను అరికట్టేందుకు టౌన్ సీఐ పీ. రాజేంద్రప్రసాద్ గట్టి చర్యలు చేపట్టారు. గురువారం కాగజ్ నగర్ పట్టణంలోని ద్వారకానగర్కు చెందిన కత్తెరపాక కిరణ్ ఇంతకు ముందు మట్కా ఆడుతున్నట్లు గుర్తించి, మళ్ళీ ఇతను మట్క ఆడకుండా కాగజ్ నగర్ ఎమ్మార్వో కిరణ్ కుమార్ ఎదుట బైండ్ ఓవర్ చేయడం జరిగింది. సీఐ మాట్లాడుతూ నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# మల్యాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు స్థానిక నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ చేర్మెన్ పదవి మాదిగ సామజిక వర్గానికి కేటాఇంచాలి.

-తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్.

అక్షరవిజేత,కంగ్టి :



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్,నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగ సామాజిక వర్గానికే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో గడచిన అనేక సంవత్సరాలుగా ఉన్నత స్థాయి కుల సముదాయాలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా నియమించి,మాదిగ సామాజిక వర్గానికి విస్మరించారని మండిపడ్డారు.నామినేటెడ్ పోస్టులతో మొదలుకొని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వరకు మాదిగ సామాజిక వర్గానికి చోటు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాదిగ సామాజిక వర్గానికి అనాది కాలం నుంచి ఓట్ల కొరకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు కానీ,మాదిగ సామాజిక వర్గ సభ్యులకు ఎటువంటి పదవులు కల్పించే ప్రయత్నం గత ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్,అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్న మాదిగ సామాజిక వర్గానికి పట్టించుకునే పాపాన పోలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా మాదిగలకు ఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగలకు నియుక్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.లేనియెడల 20వేల డప్పులతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ విషయంపై చొరవ తీసుకోకా ఆశ మాసిగా వదిలేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం సత్తా చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యాయులు అంజయ్య,ఎర్రోళ్ల.మొగులయ్య,ఎర్రోళ్ల.చిన్న సాయిలు,మేత్రి సాయిలు,ఎర్రోళ్ల జైపాల్,ఎర్రోళ్ల.డేవిడ్,ఘనపూర్ మేత్రి.సాయిలు,ఎర్రోళ్ల.రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్లో డిఎస్పీగా ఎన్నికైన సుజాతను ఘనంగా సన్మానం



అక్షర విజేత వీపనగండ్ల, పానగల్

పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామంలో గ్రూప్ వన్ ర్యాంకర్ ప్రస్తుత మూసాపేట ఎస్సై కే సుజాత నివాసంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము. అనుబంధ సంఘాల నాయకులు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రామేశ్వరమ్మ. అంగన్వాడి యూనియన్ నాయకురాలు తిరుపతమ్మ. హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుసిరెడ్డి పరమేష్,కోమరి దేవేందర్,కోమారి స్వామి,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మెంబర్ కార్తీక్ గౌడుతో కలిసి గ్రూప్ వన్ ర్యాంకర్ ప్రస్తుత మూసాపేట ఎస్సైని శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ నేటి విద్యార్థులకు సుజాత ఆదర్శప్రాయమని. కష్టాలను అధిగమిస్తూ కానిస్టేబుల్ ఉద్యోగం నిర్వర్తిస్తూ, ఎస్సైగా ఉద్యోగం సాధించి మూసాపేట ఎస్సైగా కొనసాగుతూ గ్రూప్ వన్ కు ప్రిపేర్ అవుతూ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలు విడుదల కాగా ఇందులో ఎస్ఐ సుజాత 459 మార్కులతో 405 ర్యాంకు సాధించారు.

# చెలిమిళ్ళ రోడ్డు యూటర్నింగ్ లో రోడ్డు ప్రమాదం



అక్షర విజేత పెబ్బేర్

వనపర్తి జిల్లా పెబ్బేర్ పీస్ లో కేసు వివరాలు ఇలా ఉన్నవికొల్లాపూర్ చౌరస్తా దగ్గరలో భవాని వైన్ షాప్ సమీపంలో కొల్లాపూర్ వైపు నడుచుకుంటూ వెళుతున్న నాచహెల్లి గ్రామానికి చెందిన విష్ణు చారి,తండ్రి పేరు బాలకిష్టన్నా చారి, వయసు 57 సంవత్సరాలు, వృత్తి కోర్పెంటర్ పని,అనే అతన్ని అదే దారిలో వెనకాల వైపు నుంచి %ూ్రా 39 ఖజ% 7200 నెంబర్ గల సిమెంట్ లారీ డ్రైవర్ అతి వేగంగా నడపడం వల్ల విష్ణు చారి ని డీ కొట్టడం వల్ల అతని ఎడమ చెయ్,ఎడమ కాలు కీ తీవ్ర రక్త గాయాలు అయినవి వెంటనే గాయపడిన వ్యక్తి ని 108 ద్వారా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి కీ తీసుకెళ్లిన తర్వాత డాక్టర్ సూచన మేరకు గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్ళుతుండగా మార్గ మధ్యలో విష్ణు చారి చనిపోవడం జరిగిందివిష్ణు చారి కూతురు శైలజ పిర్యాదు మేరకు లారీ డ్రైవర్ షైక్ దాదా వలి, గ్రామం ముకర్నూల్ డ్రైవర్.పై కేసు నమోదు చేయడం జరిగింది.

## నిరుపేదకు కిడ్నీ చికిత్సకు రూ. 75 వేల ఎల్ఓసి అందజేత

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి



హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో గురువారం కాగజ్ నగర్ పట్టణం ఇందిరా నగర్కు చెందిన షేక్ అహ్మద్ కు సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు పీఏ ఎల్ ఓసీ చెక్కును అందజేశారు. హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ చికిత్స కోసమై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 75 వేల ఎల్ఓసి లెటర్ ను అందజేసినట్లు పేర్కొన్నారు.

## హనుమాన్ జన్మోత్సవం విజయవంతం చేయాలి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని మెయిన్ మార్కెట్లోని రాజస్థాన్ భవన్ లో హిందూ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈనెల 12న శ్రీ వీర హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకొని వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు. హనుమాన్ జయంతి శోభాయాత్రకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## సిఐటియు మండల కన్వీనర్ గా బాలగౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

అక్షర విజేత వీపనగండ్ల:



వీపనగండ్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో సీఐటీయూ మండల నూతన కమిటీని వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు ఆధ్వర్యంలో మండల కమిటీ లోకి 17 మంది ఎన్నికయ్యారు. మండల నూతన కమిటీ కన్వీనర్ గా బాల గౌడ్ కమిటీ సభ్యులుగా ఆశన్న, బాలకృష్ణ చారి,రంగస్వామి, సుగుణ భాయ్, రామన్ గౌడ్, సువర్ణ, రాధ, రాణి, దర్గయ్,ఆంజనేయులు, శ్రీను, విజయ్, ఈశ్వరయ్య, మధు,నీరజ, రాధ 17 మందితో నూతన కమిటీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేయడం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు మండల కన్వీనర్ బాలగౌడ్. కమిటీలో ఎన్నికైన సభ్యులు తమ కేటాయించిన పదవుల్లో కార్మికుల కోసం నిరంతరం ఉద్యమిస్తామని ఎన్నిక అయిన సభ్యులు అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శుభవార్త.. సబ్ స్టేషన్ ఆపరేటర్లకు చారవాణి ఏర్పాటు కల్పించిన ఏఈ భగవంతు నాయక్

అక్షర విజేత వీపనగండ్ల:



వీపనగండ్ల మండల కేంద్రంలో గత 5 సం"రాల నుండి సబ్ స్టేషన్ లో చరవాణి లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతూ ఉద్యోగంలో ఏ ఆపరేటర్ ఉన్నాడో... తెలుసుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నటువంటి రైతులకు..విద్యుత్ ఎఈ భగవంతు నాయక్ రైతులు పడుతున్నటువంటి ఇబ్బందిని గ్రహించి సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా ఎవరు పని చేస్తున్నారో తెలుసుకోవడానికి ఇబ్బంది పడకుండా రైతుల కోసం చారవాణిని ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్క రైతు ఇబ్బంది ఎదురుకోకుండా 9502019905 గల నెంబర్ కు ఫోన్ చేసి విద్యుత్ అవసరాల కోసం వాడుకోగలరని ఏఈ భగవంతు నాయక్ తెలిపారు. సబ్ స్టేషన్ లో చారవాణిని ఏర్పాటు చేసినందుకు విద్యుత్ ఏఈకి రైతులు,గ్రామ ప్రజలు,వివిధ గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలను ఖండిస్తున్నాం.

### -రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధిజి




హెచ్ సి యు భూముల పరిరక్షణకై విద్యార్థి సంఘాల చలో సెక్రటేరియట్

నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పి.ఎస్.యూ( ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, అక్కినపల్లి వినయ్ ( ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షు లు )ను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలపై నిర్బంధం మోపుతూ అన్ని విద్యార్థి సంఘాల నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టులు చేసి నిర్బంధిస్తున్నారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ అరెస్టులు, నిర్బంధాలు ముమ్మాటికీ ప్రజా వ్యతిరేకమైనవి.కాంగ్రెస్ పాలకులు మొదట ప్రజాపాలన అని చెప్పి నేడు ప్రజలను అణచివేస్తున్నారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేయలేరని తెలియజేస్తున్నాం. ఇప్పటికైనా హెచ్ సి యు భూముల ఆక్రమణ నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాము.





## 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో పున: ప్రారంభించిన రైతు బజార్






### -రైతులు నేరుగా రైతుబజార్ లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు.

### -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

### -మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం

అక్షర విజేత ఖమ్మం :

రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుమాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ఫ్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు. మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూరైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లాభదాయక మామిడి పంటను రైతులు సాగు చేయాలి







### -కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో మామిడి తోటలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

అక్షర విజేత కామేపల్లి:

పండ్లలలో లాభదాయక మామిడి పంటను అధికంగా రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో బానోత్ లక్ష్మణ్ పండిస్తున్న కార్బోరైహిత మామిడి పంటలను పరిశీలించారు.మామిడితోటలో లక్ష్మణ్, రైతులతో కలిసి కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎమైనా ఉందా, మామిడి పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మామిడి సాగు విధానం పంట అధిక దిగుబడి కి తీసుకుంటున్న చర్యలు మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకున్నారు .మామిడి సాగుకు రైతులు ఆసక్తి చూపిందుకు చేపట్టాల్సిన చర్యలు వారికి ప్రభుత్వపరంగా అందించాల్సిన తోడ్పాటు వివరాలు అధికారులతో పాటు రైతును అడిగి తెలుసుకున్నారు. కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయం ద్వారా అధిక ఆదాయం పొందుతున్న వివరాలతో పాటు కష్ట నష్టాలను రైతు లక్ష్మణ్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువ రైతులు లాభదాయక పంటలపై ఆసక్తి చూపాలన్నారు.గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రైతులు స్వదినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట డిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, ఏడీఏ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీశ్, ఉద్యాన అధికారి వేణు, శ్రావణి, ఆర్ఎ సక్రు, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, ఏఈఓ ఉషా, జగదీశ్వర్, సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఫోటోగ్రఫీ రంగంలో అభివృద్ధి చెందాలి

### -లిటిల్ మూమెంట్ బేబీ స్టూడియో ప్రారంభించిన రాపర్తి శ్రీనివాస్ గౌడ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో దురాజ్పల్లి సమీపంలో సరిత ప్యాలెస్ లో లిటిల్ మూమెంట్ బేబీ స్టూడియోను ప్రారంభించిన రాపర్తి శ్రీనివాస్ గౌడ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేబీ ఇండోర్ స్టూడియో ప్రారంభించి వారు మాట్లాడుతూ నూతన నూతన టెక్నాలజీకి అనుకూలంగా బేబీ స్టూడియో ఏర్పాటు చేయడం జిల్లా కేంద్రంలో అభినందనీయమని అన్నారు.మహానగరం లాంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఫోటోగ్రాఫర్లకు కావలసిన విధంగా స్టూడియోను ఏర్పాటు చేసినందుకు లిటిల్ మూమెంట్ స్టూడియో నిర్వాహకులను అభినందించారు ఈ స్టూడియోలో ఎన్నో వెరైటీ థీమ్స్ తో ఆహ్లాదకరంగా ఫోటోగ్రాఫర్లకు అందుబాటు అందుబాటు ధరలో ఏర్పాటు చేసినందుకు ఈ నూతన టెక్నాలజీని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ మరియు కస్టమర్స్ అందరూ కూడా వినియోగించుకోవాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఫోటో వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు కొక్కుల శేఖర్, కార్యదర్శి శంకర్, కోశాధికారి మహేష్, గుణగంటి సురేష్ గౌడ్ ,నజీర్ మిక్సింగ్ ,ప్రభాకర్ రెడ్డి, సిద్ది శ్రీకాంత్, సాయి రెడ్డి ,రవి, రెడిల్ ల్యాబ్ శ్రీను, వెలుగు శీను ,పద్మ , జానీ, శరత్ ,బొమ్మల నాగరాజు, సతీష్ ,అంజలి స్టూడియో శేఖర్, వీరస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చివరి గింజ వరకు ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు







**-సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుంది.**

**-25 లక్షల 65 వేల మంది రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ.**

**-కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి.**

అక్షర విజేత నాయకన్ గూడెం:

రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా మంత్రి కూసుమంచి మండలం నాయకన్ గూడెంలోని గంగమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించామని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో 25 లక్షల 65 వేల రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన రైతు బంధు నిధులను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దేశ చరిత్రలో మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, గత వానాకాలం పంటకు దాదాపు 1700 కోట్ల రూపాయలు బోనస్ అందించామని అన్నారు. యాసంగిలో కూడా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు వరి పంటపై నియంత్రణ పెట్టాయని, ప్రజా ప్రభుత్వంలో మన రైతులు పండించిన ధాన్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతు భరోసా పెండింగ్ నిధులను త్వరలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నీటి సమస్య రాకుండా రైతుల పొలాలకు సాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. గత వానాకాలం పంట సమయంలో రికార్డు స్థాయిలో వరి పంట పండిందని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వానాకాలం, యాసంగి ధాన్యం మన రాష్ట్రంలో పండుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతన్నల దగ్గర నుంచి పంట కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అనవసర ఆందోళనకు గురి కావద్దని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీజన్ లో నాయకన్ గూడెంలోని 250 రైతుల నుంచి 12 వేలకు పైగా క్వింటాళ్ల ధాన్యాన్ని మద్దతు ధరపై కోనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. మన జిల్లాలో పండించిన సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి కొనుగోలు చేసిన తర్వాత వాటిని రైస్ మిల్లుల ద్వారా బియ్యం చేసి ప్రజలకు ఉచితంగా రేషన్ సరఫరా చేస్తున్నామని, సంవత్సరానికి సరిపడా సన్న రకం బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మన జిల్లా రైతన్నల కృషి ఫలితంగా ఇతర జిల్లాలకు కూడా సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. యాసంగి పంట ఎండిపోకుండా మంత్రి ప్రత్యేకంగా పర్యవేక్షించారని, చివరి భూములకు నీరు అందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. గత యాసంగి కంటే అధికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందని అన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని రైతులు అనవసర వదంతులు నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడుదాం పోలీసుల అక్రమ అరెస్టులను ఖండించండి





**-ఖమ్మంలో న్యూడెమోక్రసీ కార్యాలయం పై పోలీసుల దమణ కాండను వ్యతిరేకించండి.**

**-న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు.**

అక్షర విజేత ఖమ్మం:

ఈ దేశంలో సకల సమస్యలకు మూల కారణమైన కాంగ్రెస్ తన 60 సంవత్సరాల పాలనలో పేదరికం అసమానత్వ దరిద్రం పెంచి పోషించింది దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ అని అది చెప్పుకుంటున్నప్పటికీ తని చీకటి పాలను మాత్రం చెప్పుకోదు ప్రజలను అణిచివేయుటకు అత్యంత క్రూరమైన చట్టాలను తీసుకొచ్చింది, టాడా, లాంటి చట్టం ద్వారా వేలాది మందిని అక్రమ కేసులు ఇరికించి సంవత్సరాల తరబడి జైల్లో మగ్గిపోయే విధంగా చేసింది అదే తరహాలో నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై విద్యార్థులపై నిర్బంధాన్ని కొనసాగిస్తున్నది హైదరాబాదు నడిస్ సెంటర్లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్నం చేయడం కోసం కుటిల ప్రయత్నాలు ఇప్పటికే చేసి రేవంత్ రెడ్డి ఉన్నాడు అది అప్రాజస్వామి కం భవిష్యత్తులో రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రజలకు నష్టం జరుగుతుందని ప్రభుత్వ విద్యాలయాలు వైద్య సౌకర్యాల కోసం ప్రభుత్వ భూములు ఉండాలని భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని అట్లాంటి ప్రభుత్వ భూములను పాలకులు అమ్మేస్తూ పబ్బం గడుపుతున్నటువంటి పరిస్థితి నేడు రాష్ట్రంలో కొనసాగుతుంది గత పాలకుల విధానాలు చూసాం






కోకాపేట భూముల అమ్మేశారు వారు ప్రజలు కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపించారు నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహాలో నడుస్తుంది ఉచిత వాగ్దానాలు చేసి కల్లబొల్లి మాటలతోనే ఆరు గారెంటీలో 420 హామీలను అమలు చేస్తామని చెప్పి ఒక హామీ కూడా అమలు చేయకుండా ప్రభుత్వ భూములపై కన్నేసి వాటిని అమ్మి సొమ్ము చేసుకోవడం కోసం పుట్టిన ప్రయత్నాలు జరుగుతున్నాయి తక్షణమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని వాటిని ఎవరికీ కూడా అప్పజెప్పకూడదని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ఖమ్మం జిల్లా నాయకులు బజ్జూరు వెంకటరామిరెడ్డి కోలా లక్ష్మీనారాయణ ఐ ఎంకన్న సుభాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమ్ చిల్డ్రన్స్ హాస్పటల్ ఘనంగా ప్రారంభోత్సవం



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర విద్యానగర్ లో వినూత్న హాస్పిటల్ దగ్గర ప్రైమ్ చిల్డ్రన్ హాస్పిటల్ ను ముసుకూల వెంకటరెడ్డి పూలమ్మ దంపతులు రిబ్బన్ కట్ చేసి నూతనంగా ప్రారంభించారు. డాక్టర్ మహేందర్ రెడ్డి నవజాత శిశువు %డ% పిల్లల వైద్య నిపుణుల నేతృత్వం లో నడపబడుచున్నది. పిల్లలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులు, చికిత్స, ఎన్ ఐ సి యు అండ్ పి ఐ సి యు సౌకర్యం , 24 గంటల శిశు సంరక్షణ, ల్యాబ్ అండ్ ఫార్మసీ సౌకర్యం, పిల్లలకు మెరుగైన వైద్యం కోసం ఏర్పాటు చేసిన హాస్పటల్ అని డాక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి బిక్షం రెడ్డి, సీతమ్మ, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, శ్రీను, పొలిశెట్టి మహేష్, హాస్పటల్ యాజమాన్యం, పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు.



అక్షర విజేత:రఘునాథపల్లి:

మండల కేంద్రంలోని కురుమ భవన్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం జిల్లా నాయకుడు పేర్ని రవి కురుమ మాట్లాడుతూ

భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపి నిజాం నిరంకుశ తూటాలకు బలి అయిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలంగాణలో బానిసత్వాన్ని నిర్మూలించాలని గ్రామ గ్రామాన సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరిచినటువంటి వ్యక్తి దొడ్డి కొమురయ్య అని ఆయన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా నాయకులు గొరిగె రవి కురుమ, మాల్ల యాకయ్య , పేర్ని వీరస్వామి, మరాటి జంపయ్య, దేవర మహేందర్, పేర్ని వెంకటేష్ ,పేర్ని అనిల్ ,దేవర కుమార్ ,కొలుపుల రాజు, పేర్ని శ్రీశైలం యాదగిరి ,నర్సయ్య, పేర్ని వీరయ్య, దేవర సత్తయ్య కురుమ సంఘం పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలు జరభద్రం ... నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్

అక్షర విజేత నల్లబెల్లి




వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల పరిధిలో స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు తగు సూచనలు చేశారు. ఒక్క పూట బడులు సాగుతున్న వేళ, పిల్లలకు చదువుల భారం తగ్గిపోయి హాయిగా గడపడానికి వివిధ చోట్లకు వెళుతుంటారని, వీధుల్లో ఆటలు ఆడుకోవడానికి చెరువుల్లో, బావుల్లో, కాలువల్లో ఈతకని ద్విచక్ర వాహనాలపై స్వారీలు అంటూ కసరత్తులు చేస్తుంటారు.. ఈ కసరత్తులు చేసే స్కూల్ పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ బడి పిల్లల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ తల్లిదండ్రులు వహించాలని కోరారు.

## నూతన డిఎస్పీ ని కలిసిన సూర్యాపేట టౌన్ సిఐ, ఎస్ఐలు




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ పార్థసారధిని సూర్యాపేట సీఐ వీర రాఘవులు, ఎస్సైలు ఏడుకొండలు, సాయిరాం, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ డీఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. బెట్టింగ్, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుని.. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందిస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా ప్రజలు తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

## తెలంగాణ తొలి ఉద్యమ కెరటం దొడ్డి కొమరయ్య
### -డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్.






**అక్షర విజేత కామేపల్లి :**

భూమి కొరకు భుక్తి కొరకు తెలంగాణ విముక్తి కొరకు నిజాం నిరంకుశత్వాన్ని, రజాకార్లను భూస్వాములను ఎదిరించి,ఆనాటి తుపాకీ తూటాలకు నేలకొరిగి ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉద్యమ కెరటంగా, తొలి తెలంగాణ సూర్యుడిగా నిలిచిపోయిన వ్యక్తి కొమరయ్య అని మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి జోహార్లు అర్పించారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య 1927 ఏప్రిల్ 3వ తారీకు న నేటి జనగామ జిల్లా కడవెండి గ్రామంలో గట్టమ్మ కొండయ్య దంపతులకు జన్మించి ఆనాడు జరిగిన భూస్వామ్య జమీందారుల అరాచకాలకు కమ్యూనిస్టు పార్టీ అండన తిరుగుబాటు చేసి జాగిర్ధర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి గూ%శీ%డాల చేతిలో జరిగిన పోరాటంలో ఉద్యమాలకు ముందు ఉండి తన గుండెను ఎదురొడ్డీ కేవలం 19 సంవత్సరాల వయసులో తుపాకి తూటాలకు బలి అయిన తెలంగాణ ప్రత్యేక సాధన తొలి సాయుధ పోరాట అమరవీరుడు అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను పాలకులు నెరవేర్చాల్సిన అవసరం ఉందని, అలాంటి వీరుడు సాధించిన ఆశయంతో మనమంతా తెలంగాణ సాధించుకున్నామని, అలాంటి మహా వ్యక్తిని ఈనాడు గుర్తించి ప్రభుత్వం అధికారికంగా జయంతి కార్యక్రమం చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఈనాడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొడ్డి కొమరయ్య ఆశయాల సాధనకు పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు పాడిపండ్ల ప్రసాద్ చింతల పెద్ద వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులు జిల్లాలో అమలు చేయాలి.

**-ఫిబ్రవరి నెల పెండింగ్ వేతనం వెంటనే చెల్లించాలి.**

**-సీఐటీయూ ములుగు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్.**




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు: ఇటీవల అంగన్వాడీ లను ఎలక్షన్ సర్వే లాంటి (నాన్ స్కీం వర్క్స్ ) పథకాలేతర పనులలో ఇన్వాల్వ్ చేయకూడదంటూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఉత్తర్వులను జిల్లాలో వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఫిబ్రవరి నెల పెండింగ్ వేతనం వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో డి డబ్ల్యు ఓ శిరీష, కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను అమలు చేస్తూ జిల్లాలో అన్ని మండల స్థాయి అధికారులకు ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులు చెప్పకుండా ఉండే విధంగా ఉత్తర్వులు తక్షణమే జారీ చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 11 జిల్లాలకు మినహా మిగతా అన్ని జిల్లాలకు ఫిబ్రవరి నెల వేతనం ఇచ్చి ములుగు జిల్లా అంగన్వాడీలకు ఫిబ్రవరి నెల వేతనం ఇవ్వకపోవడం వలన ముఖ్యమైన తెలుగు పండుగ ఉగాదికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది అని అన్నారు. అదేవిధంగా పోషన్ ట్రాకర్ సంబంధించిన బిల్లులు రిటైర్మెంట్ పీరియడ్ కి ముందు డ్యూటీలో ఉన్న అంగన్వాడీల కు కూడా వెంటనే ఇవ్వాలని అన్నారు. ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడం వలన ఓషన్ ట్రాకర్ లాంటి ఆన్లైన్ పనులు , ఫోటో అప్లోడ్ చేయడంలో లోపం జరుగు తుందని 5జి ఫోన్లు ఇచ్చి, నెట్వర్క్ లేని చోట అంగన్వాడీల పై ఒత్తిడి లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మారాణి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సరిత, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జయ ఐఐటి ఒలింపియాడ్ కిండర్ గార్టెన్ కన్వకేషన్ 2025












**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట తమ స్కూల్ నందు చిన్నారులకు చదువుతో పాటు బారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేర్పిస్తూ జయ ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ చిన్నారులకు చక్కని సంస్కారం అందిస్తుందని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. బుధవారం సాయంత్రం జయ ఒలింపియాడ్ కిండర్ గార్టెన్ కన్వకేషన్ 2025 కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ డైరెక్టర్ లు జెల్లా పద్మ, బింగి జ్యోతి లు మాట్లాడుతూ తమ స్కూల్ నందు విద్యార్థులకు విద్యతో పాటు వినయం, క్రమశిక్షణ, మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జయ స్కూల్ 2012 నుండి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటి పరీక్షలలో ఎల్లప్పుడూ ప్రథమ స్థానంలో నిలుస్తూ అనేక అవార్డులు సాధించిందని అన్నారు. జయ స్కూల్ నుండి ఎటువంటి ప్రచార ఆర్బాటం గాని , డోర్ టు డోర్ ప్రచారం గాని చేయకుండా అడ్మిషన్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. గత 13 సంవత్సరాల నుండి జయ స్కూల్ సూర్యాపేట జిల్లా లో ఒక బ్రాండ్ నేమ్ గా విద్యారంగంలో జయకేతనం ఎగురవేస్తుందని, అందుకు సహకరిస్తున్న అధ్యాపక బృందానికి, ఎల్లవేళలా మద్దతు ఇస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలిపారు. చిన్నారులకు తల్లిదండ్రులు ఇంటివద్ద సెల్ ఫోన్ ఇవ్వకుండా కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు చదివించాలని అన్నారు. విద్యార్థులకు ప్రతి చోట జమ ఖర్చులను పిల్లలకు నేర్పించాలని తద్వారా వారికి అకౌంట్స్ తెలుస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ కిడ్స్ కు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ లను డైరెక్టర్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలు అందరిని అలరించాయి.






## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి





**-జాతీయ స్థాయిలో జరిగిన సైన్స్ ఫేయిర్ లో**

**-తాండూరు కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అభినందనీయం**

**-కాంగ్రెస్ నాయకులు ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి**



**అక్షర విజేత, తాండూరు**

తాండూరు పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ (కేవీసీఎస్) విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ లో పోటీల్లో ద్వితీయ స్థానం ప్రతిభను కనబరచడం అభినందనీయమని తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం కృష్ణవేణి కాన్సెప్ట్ ఇస్ స్కూల్లో ఏర్పాటు చేసిన అవార్డుల



ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ సైన్స్ ఫేయిర్ లో ప్రతిభను కనబరిచిన టీచర్లకు, విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరుకు చెందిన కేవీసీఎస్ స్కూల్ టీచర్లు, విద్యార్థులు జాతీయ స్థాయి సైన్స్ ఫేయిర్ లో ప్రతిభను చాటటడం, అందరికి ప్రేరణగా నిలవడం అద్భుతమైన ఘట్టం అన్నారు. వారి నైపుణ్యం గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు, టీచర్లు విద్యార్థులను తమవంతు ప్రోత్సహం అందించి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.అదేవిధంగా స్కూల్ ప్రిన్సిపల్ ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యనందించడంతో పాటు సాంకేతిక రంగాల్లో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మరోవైపు అవార్డు ప్రధానోత్సవం సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యజమాన్య కమిటి సభ్యులు మల్లేపల్లి వెంకటేశం. డైరెక్టర్ సతీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జంగాలపల్లి గ్రామంలో రేషన్ షాప్ నందు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రివర్యులు సీతక్క.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**



ములుగు మండలంలోని, జంగాలపల్లి గ్రామంలో రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో రామకృష్ణ, రేషన్ షాప్ డీలర్ భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**అక్షర విజేత:రఘునాథపల్లి**

యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆన్ లైన్ లో %ట్ట్రజూం:7/స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% లో దరఖాస్తు చేసుకొని, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియ, మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం అదే మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీకి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఈ ధ్రువపత్రాల జారీలో వేగం పెంచాలని, త్వరితగతిన జారీ చేయాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్ ముజ్జబా, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలు ఐక్యతతో ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**



మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఐక్యతతో సమన్వయం చేసుకుంటూ ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రియల్ 5 న బాబు జగ్జీవన్ రాం జయంతి, ఏప్రియల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరుగుతుందని ఆ మహానీయులు అన్ని వర్గాలకి చెందిన వారని, వారు చేసిన కృషి వలన మనం పొందుతున్న ఫలాలు, హక్కులు మనం, మన తర్వాతి తరాలు తెలుసుకోవాలని తెలిపారు.తదుపరి పలు కుల సంఘ నాయకుల నుండి ఉత్సవ ఏర్పాట్లపై పలు సూచనలు సలహాలు చెప్పాలని అడగగా జయంతి ఉత్సహాలకి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉత్సాహ కమిటీలు ఏర్పాటు చేసి విగ్రహాలకి రంగులు వేయాలని,సూర్యాపేట పట్టణంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద కూడా జయంతి, వర్ధంతి ఉత్సహాలను జరపించాలని ,అలాగే జయంతి రోజు విద్యార్థులకి వ్యాచ రచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వాలని, జయంతి వర్ధంతి రోజులలో సూర్యాపేట పట్టణంలో నిర్వహించే వేడుకలకి పెద్ద వేదిక ఏర్పాటు చేసి ఎవరెవరు పూల మాల వేసి నివాళులు అర్పించాలో ముందుగానే తెలియపర్చాలని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా మీ సూచనలు, సలహాలు అన్ని స్వీకరించి గతంకంటే ఘనంగా జయంతి ఉత్సాహలు జరుపుకుందామని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి నాగేశ్వరావు,డి టి డి ఓ శంకర్, డి డబ్ల్యూ ఓ నరసింహారావు టి యన్ జి ఓ కార్యదర్శి శ్యామ్,వివిధ కుల సంఘం పెద్దలు శ్రీ రాములు, దశరథ, రాములు, జీడి బిక్షం,కోట గోపి, నవీన్, వీరస్వామి,రాజారావు, వినయ్, నాగయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**-భూస్వాములను, పెత్తం దారులను ఎదురించి**

**-తెలంగాణ సాయుధ పోరాటం లో తొలి అమరుడై న దొడ్డి కొమురయ్య అడుగు జాడల్లో నడవాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**



నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నమంటే వీరుల త్యాగాల ఫలితమే అని వారి త్యాగాలకి వెలకట్టలేనిదని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాల్లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమరయ్య ఫోటోకి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచిన్నప్పటికి తెలంగాణ ప్రాంతం నైజాం పాలను కింద ఉండేదని,అప్పట్లో ప్రజలు మహిళలు బయట తిరిగే పరిస్థితి లేదని,అట్టి సమయంలో ఎందరో మహానుభావులు నైజం అరాచక పాలనకు,వెట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రారంభించారు. అట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో అప్పటి నల్గొండ నేటి జనగామ జిల్లా కడవేండి గ్రామంలో 19 సంవత్సరాలకే దొడ్డి కొమురయ్య పాలిత ప్రజలను వేధిస్తున్న భూస్వాములను, పెత్తందారులను ఎదురించి, బలహీన వర్గాల ప్రజల కోసం తొలి అమరుడైనాడు. స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి స్వాతంత్రం సాధించారు.అలాంటి మహనీయుల చరిత్ర మనతోపాటు రాబోయే తరాలు తెలుసుకోవాలని వారి అడుగు జాడల్లో నడవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సంక్షేమ అధికారులు లత, శంకర్, జగదీశ్వర్ రెడ్డి, కుల సంఘం పెద్దలు డాక్టర్ రామ్మూర్తి, పోలేబోయిన నరసయ్య, వీరయ్య, సైదులు,పుల్లయ్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ( హెచ్ సి యు) భూముల వేలాన్ని వెంటనే ఆపాలి.

**-సిపిఎం ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి.**

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**




ములుగు: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా అందిస్తుందన్నారు.

ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ ములుగు మండల కమిటీ సమావేశం కొర్ర రాజు, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో తుమ్మల వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో యూనివర్సిటీల భూములను,అడవిని ధ్వంసం చేస్తూ, భూముల వేలం వేస్తుందని దానిని ఆపాలని నిరసన వ్యక్తం చేస్తున్న సి.పి.ఐ(ఎం) నాయకులను, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, పై పోలీసుల దాడులు దౌర్జన్యాన్ని అరెస్టులను, ఆపాలని అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని భవిష్యత్తు లో కేంద్రీయ విశ్వవిద్యాలయం లో అనేక పరిశోధన కేంద్రాలు నిర్మాణం చేయడానికి భవిష్యత్ తరాలకు ఉపయోగ పడాల్సిన భూమిని, కాసుల కోసం కక్కుతి పడుతూ, వేలం వేయడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. అధికారంలోకి రావడం కోసం ఆరు గ్యారెంటీలతో పాటు, ఏడవ గ్యారెంటీ (ప్రజాస్వామ్య హక్కులు కాపాడబడ తాయని) కూడా ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు 6 గ్యారంటీలను అమలు చేయడం కోసం ఏడవ గ్యారంటీని తుంగల్లో తొక్కుతూ, ప్రభుత్వ భూములను వేలం వేసి వచ్చిన డబ్బుతో ప్రజాపాలన ఆరు గ్యారంటీలను అమలు చేయడం కోసం కావాల్సిన డబ్బు కోసం యూనివర్సిటీ భూములను వేలం వేస్తుందని అన్నారు. హెచ్ సి యు భూములను వేలం వేయడానికి 400 ఎకరాల్లో ఉన్న అడవి నీ ధ్వంసం చేయడానికి దొంగ చాటున అర్ధరాత్రి బుల్డోజర్లతో నాశనం చేస్తూ, అందులో ఉన్న వన్య ప్రాణులకు (జింకలు, నెమళ్ళు) నివాసం లేకుండా వాటి ప్రాణాలకు హాని చేసే దుశ్చర్యకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు. హెచ్. సి. యు భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందన్నారు. భూముల వేలాన్ని వ్యతిరేకి స్తున్న విద్యార్థుల పైన ప్రజా స్వామ్య వాదుల పైన పోలీస్ లతో నియంతలాగా దౌర్జన్యాలు దాడులు చేస్తున్నారని హెచ్ సి యు భూముల అంశంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, యూనివర్సిటీ విద్యార్థి, అధ్యాపక సంఘాలతో చర్చ జరపాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన లు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, పార్టీ మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా , మండల కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, గుండెబోయిన రవి గౌడ్, జన్ను దేవేందర్, కల్వల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం.

**-హెచ్‌సీయు భూములను కార్పొరేట**

**శక్తులకు అప్పగించొద్దు.**



**- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట:హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి, భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కల్గించే చర్యలకు పాల్పడుతున్నది. దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీఛార్జీ, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపింది. ఈ నేపథ్యంలో ఇట్టి భూమిలో చెట్ల తొలగింపు, చదును చేయడం వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి గురువారం ఒక ప్రకటన అన్నారు. ఈ స్టేను దృష్టిలో పెట్టుకుని ఈ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలకు పూనుకుంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తారని హెచ్చరించారు.

# ములుగులో వెనుకబడిన తరగతుల శాఖ అధ్వార్యం లో " శ్రీ దొడ్డి కొమరయ్య " జయంతి వేడుకలు.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు: దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని సంక్షేమ భవనంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో శ్రీ దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి చిట్టిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమి కోసం,భుక్తికోసం ,విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరాత్వమే ప్రధాన కారణం అని తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడనీ, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరిగె రాజ్ కుమార్, ములుగు జిల్లా కురుమ సంఘ అద్యక్షుడు, యార మల్లయ్య, ములుగు జిల్లా కురుమ సంఘ ఉప అద్యక్షుడు, కోరే రాజబాబు, గ్రామ అద్యక్షుడు జిల్లా షెడుల్డ్ కులాల అభివృద్ధి అధికారి లక్షణ్ నాయక్, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస , రేణుక, సాడలు, ప్రతాప్, కుమారస్వామి నాలుగవ తరగతుల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయండి.



**-ములుగు జిల్లా**

**-బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి పిలుపు.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవరణలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాక సమావేశం జరుగును. ఈ సన్నాక సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరుకానున్నారు.

కావున ములుగు జిల్లాలో ఉన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఆత్మ చైర్మన్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు సర్పంచులు, వార్డు మెంబర్స్, కోఆప్షన్స్, సభ్యులు పిఎసిఎస్ చైర్మన్లు డైరెక్టర్లు ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా సోదరులు, బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్, మహిళ అధ్యక్షురాలు. మైనార్టీ సెల్ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఎస్టి సెల్ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము.

# దొంగతనం కేసులో ఇద్దరికి రిమాండ్

అక్షర విజేత నర్సింహులపేట




నర్సింహులపేట మండలం లోని పడమటిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చారి తండాలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోతు సురేష్ చెప్పారు.చారి తండాకు చెందిన జాటోత్ సురేష్ ,సునీత భార్యాభర్తలు వారి మధ్య కుటుంబ తగాదాలు జరగడంతో భార్య సునీత పుట్టింటికి వెళ్ళింది.ఈ క్రమంలో భర్త సురేష్ భార్య ఒంటిపై ఉన్న పుస్తెలతాడు మరియు చైన్ తీసుకుని ఇంట్లో బీరువాలో పెట్టాడు. ఏప్రిల్ 1న భార్యను తీసుకురావడానికి అత్తగారింటికి వెళ్ళాడు. భార్య తన పుస్తెలతాడు, చైన్ తీసుకువస్తానే కాపురానికి వస్తానని చెప్పడంతో తండాకు వచ్చి ఇంట్లోని బీరువాలో చూడగా బంగారు ఆభరణాలు కనపడలేదు .దీంతో కంగుతిన్న సురేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఇంటి పక్కన గల జాటోత్ ప్రవీణ్ ,జాటోత్ నవీన్ లను విచారించగా తామే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో ఇద్దరిపై దొంగతనం కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

# పలుకే బంగార మాయెనా



.'మాటే మాత్రము ఒకమాటకు వరహాలు ఒలికి పోవునా పలకరావటే చిలుకా

ఇవి మాటకున్న ప్రాధాన్యతను తెలియచేసే కొన్ని మాటల మూటలు. భావవ్యక్తీకరణకు మాటకన్నా సులువైన పద్ధతి మరోటి లేదు. మాట రెండువైపులా పదునున్న కత్తి. ఆహ్లాదకరంగా మాట్లాడితే ఎదుటివారికి సంతోషం కలుగుతుంది. బాధలో వున్నవారికి సాంత్వన చేకూరుతుంది.మన మాటలు కఠినంగా వుంటే, పిల్లలైనా పెద్దవారైనా నొచ్చుకుంటారు, బాధపడతారు. పిల్లలైనా సరే తప్పుచేస్తే సున్నితంగా మందలించాలేగాని, పరుష పదజాలంతో వారిలేత హృదయాలను గాయపరచకూడదు. మిత్రులనైనా, శత్రువునైనా మాటే తెచ్చిపెడుతుంది. సుమతీ శతకకర్త బద్దెన ఒక మాట చెబుతారు.

"ఎప్పటికెయ్యది ప్రస్తుత మప్పటికామాటలాడియన్యుల మనముల్

నొప్పింపక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ!"

ఇది సురక్షితమైన సూక్తేకాని, దీంట్లో గోడమీది పిల్లవాటం కనపడుతుంది. సమాజంలో మన కళ్లముందు జరిగే తప్పొప్పులపై స్పందించకపోవటం కూడా సబబు కాదు. ఇబ్బందులెదురైనా సరే అక్రమాలను ఖండించాల్సిదే. బెల్లం కొట్టినరాయిలా వుండడం మంచి లక్షణం కాదు. సందర్భాన్ని బట్టి, విషయాన్ని బట్టి స్పందన తీవ్రత వుండాలి.

కొంతమంది చాలా తక్కువగా మాట్లాడతారు. కొత్తవారితోనూ అంతే. పాతవారితోనూ అంతే. స్వభావరీత్యా అట్లా వుండేవాళ్ళు కొందరైతే, మరికొంతమంది కావాలని ముభావంగా వుంటారు. ఆ ముభావం తమకు అదనపు అలంకారాన్ని తెచ్చిపెడుతుందనే భావన కావచ్చు. నలుగురున్న చోట ఏమ్మాట్లాడితే ఏమొచ్చిపడుతుందోననే భయమూ కావచ్చు. గమనించాల్సిందేమంటే, ఎవరైనా సరే, మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడకపోవటం, మాట్లాడకూడని సమయంలో మాట్లాడటం సబబు కాదు. మానవ సంబంధాలు రానురాను కుంచించుకుపోతున్నాయి. అందుకు ప్రధాన కారణం మనుషుల మధ్య మాటలు తగ్గటం, ఆ కొద్ది సంభాషణలో కూడా నాణ్యత లోపించటంగా చెప్పవచ్చు. పిల్లల నుంచి వృద్ధుల దాకా అందరూ ఒకరితో ఒకరు మాటాడుకుంటుండటం మంచి అలవాటు. అందరు ఉత్తేజితంగా, చైతన్యంగా వుంటారు. ఒకరిలోని మంచిచెడులు, అనుభవాలు ఇతరులకు తెలుస్తాయి. అట్లా తెలుసుకోవడం వల్ల ఎవరికివారు వారి లోపాలను సరిదిద్దుకొని, నవీకరణను, కాలానుగుణ స్థాయిని పొందుతారు.

ముఖ్యంగా వృద్ధులు తరచుగా మాట్లాడుతుండడం మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. ఎలాగంటే

1. మాట్లాడే ఉప్పుడు ముఖ కండరాలు కదలటంవల్ల ముఖానికి వ్యాయామం లభిస్తుంది

2. సంభాషణల సందర్భాలలో చిన్ననాటి సంఘటనలు కూడా జ్ఞాపకం చేసుకునే అవకాశం లభిస్తుంది.

3. వాక్యాలు తయారు చేసుకునే క్రమంలో సందర్భోచితంగా మాటలను గుర్తుకు తెచ్చుకొని అర్థం వచ్చేవిధంగా వాటిని ఒక క్రమపద్ధతిలో కూర్చడంలో పునరభ్యసనం కలుతుంది.

4. వీటన్నింటి ద్వారా మెదడు పదునెక్కుతుంది. అందుకని 'సోది' అనే పేరుతో పెద్దవాళ్ల మాటలను ఒక్కమాటతో తీసేయవద్దు. శరీరం ఆరోగ్యంగా వుంటేనే మెదడు ఆరోగ్యంగా వుంటుందనేది ఎంత నిజమో, మెదడు చురుగ్గా లేకపోతే మాటలు, చేతలు అపసవ్యంగా వుంటాయనేది కూడా అంతే నిజం.

# పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకం..

**-యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రచార వేదికగా ప్రతి ఒక్కరు పనిచేయాలి..**

**-సూర్యాపేట,తుంగతుర్తి మాకు రెండు కండ్లు..**

**-సూర్యాపేట, తుంగతుర్తి లో కాంగ్రెస్ పార్టీని కాపాడే బాధ్యత మాది..**

**-ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి పాలకూర్ల రవికాంత్ గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర యూత్ కమిటీ,మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ నేతృత్వంలో నిర్వహించిన మొదటి జిల్లా ఎగ్జిక్యూటివ్ యూత్ కాంగ్రెస్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,కొప్పుల వేణారెడ్డి, పాలకూర్ల రవికాంత్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుకుగా ఉంటారో వారికి రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పథకాలను చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయాలని యువత, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలని ఆయన యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచనలు చేసినట్టు తెలిపారు.సమాజంలో మార్పు రావాలంటే ముందుగా యువత బలోపేతం కావాలి యువజన నాయకులు తాము ఉన్న గ్రామాల్లో ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి పోరాడాలి యువతే ఈ దేశ భవిష్యత్తు.. అందుకే మీరు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలి అని సూచించారు.గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం నిరంతర చైతన్యం అవసరం ప్రజల మధ్య పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి, పేద ప్రజలకు మద్దతుగా నిలవాలి యువజన నాయకులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి.సోషల్ మీడియా వేదికగా పార్టీకి మద్దతు ప్రచారం చెయ్యాలన్నారు.జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని భావిస్తోంది. పదేండ్ల తర్వాత అధికారంలోకి రావడంతో అధిష్టానం పార్టీకి గత వైభవం తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు అసెంబ్లీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటలలో రైతు ఖాతల్లో జమకు చర్యలు

**-సన్న రకం వడ్లకి రూ.500 బోనస్**

**-రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి**

**-సన్న రకం, దొడ్డు రకం వడ్లకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**-కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగితే చట్టపరమైన చర్యలు**

**-వేసవిలో చెడు వానలు పడే అవకాశం ఉన్నందున ప్రతి సెంటర్ లో టార్పాలిన్లు ఏర్పాటు చేయాలి.**

**-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి




ధాన్యం కోనుగోలు అయిన 48 గంటలలో రైతు ఖాతలో డబ్బులు జమ అయ్యేల చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో యాసంగి (2024-25) ధాన్యం కొనుగోళ్లపై జిల్లా లోని ఐకేపీ, మెప్మా , పి ఎ సి ఎస్ సిబ్బంది తో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లకు మద్దతు ధర రూ.2320 పై రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో 127(దొడ్డు 73,సన్నాలు 54) కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 137(దొడ్డు 119,సన్నాలు 18) ,మెప్మా ఆధ్వర్యంలో 12 (దొడ్డు 11,సన్నాలు 1),ఎఫ్ పి ఓ 10 ( దొడ్డు 9, సన్నాలు 1) మొత్తం 286 కొనుగోలు కేంద్రాలు(దొడ్డు 212,సన్నాలు 74) ఏర్పాటు చేయటం జరుగుతుందని ఇంకా ఏమైనా అవసరం అనుకుంటే మరి కొన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.మండల స్థాయి లో తహసీల్దార్, ఎంపిడిఓ, మండల వ్యవసాయ అధికారి, పి ఎ సి ఎస్ అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయటం జరుగుతుందని ఈ కమిటీ ద్వారానే మండలంలో దొడ్డు రకం, సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేయాలో త్వరగా తెలియపర్చాలని అలాగే కొనుగోలు కేంద్రాలు సాధ్యమైనంత త్వరగా స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా ప్రారంభించడానికి చర్యలూ తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలను రోడ్లు మంచిగా ఉన్నచోట, కరెంట్ తీగలు లేనిచోట ఏర్పాటు చేయాలని అన్నారు. తేమ కొలిచే మిషన్, ధాన్యం శుద్ధి చేసే యంత్రం, మైక్రో మీటర్, ట్యాబ్, గన్ని సంచులు, త్రాగు నీరు,హమాలీలు,టెంట్,టార్పాలిన్ పట్టాలు లాంటి మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.వేసవిలో చెడు వానలు ఆకస్మాత్తుగా వస్తాయి కాబట్టి ప్రతి సెంటర్ లో టార్పాలిన్ పట్టాలు ఉంచుకోవాలని,ఒక్కసారి బస్తాలలో వడ్లు తూకం వేసిన తర్వాత నుండి మిల్లులో దిగుమతి అయ్యేవరకు కేంద్ర నిర్వాహకులదే భాద్యత కాబట్టి వర్షం వచ్చిన నీరు కిందికి పొయ్యే విధంగా కొనుగోలు కేంద్రాలు ఎటవాలుగా ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం ఎండ లో హమాలీలు పని చేయకుండా రాత్రి చేస్తారు కాబట్టి లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.సన్న రకం వడ్ల సంచులకి ఎరుపు రంగు లోని ధారం ఎస్ అనే ముద్ర , దొడ్డు రకం వడ్ల సంచులకి ఆకుపచ్చ రంగులో ధారం తో కుట్టాలని, ప్రతి గన్ని సంచి పై కొనుగోలు కేంద్రానికి సంబందించిన వివరాలు ఉండేలా చూడాలని ఏ సంచి ఎక్కడ నుండి వస్తుందో తెలుస్తుందని అన్నారు. గన్ని సంచుల నాణ్యత ముందుగానే పరిశీలించుకోవాలని ఏమైనా డ్యామేజ్ ఉంటే వెంటనే జిల్లా కేంద్రానికి తిరిగి పంపాలని అధికారులకి సూచించారు. గన్ని సంచులు రైతుల పొలాల వద్ద ఇవ్వరాదని కొనుగోలు కేంద్రాలలో వడ్లు తరలించిన రైతులకి మాత్రమే ఇవ్వాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతులు పంట పచ్చిగా ఉన్నప్పుడు వరి కోయడం వల్ల వడ్లు తాలుగా మారుతాయి కాబట్టి హార్వెస్టర్ యజమానులతో మండల స్థాయి కమిటీలు సమావేశం నిర్వహించి పంట పచ్చిగా ఉన్నప్పుడు కోయకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.రైతులు సన్న రకం వడ్ల లో తాలు లేకుండా, తేమ శాతం 17 ఉండేవిధంగా చూసుకొని వడ్లు కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర రూ.2320 పై బోనస్ రూ. 500 పొందాలని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన రోజు నుండి కొనుగోలు ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ కొనుగోలు విజయవంతం చేసి రాష్ట్రము లోనే జిల్లాకి మంచి పేరు తీసుకొని రావాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.వడ్లు కేంద్రానికి రాగానే తేమ శాతం నమోదు చేసి,రిజిస్టరులో నమోదు చేయాలన్నారు. వరుస క్రమంలో రైతులకి గన్ని సంచులు ఇచ్చి ధాన్యాన్ని సంబంధిత మిల్లుకి ఎగుమతి చేయాలని వెంటనే ట్రక్ షీట్ జారీ చేసి డేటా ఎంట్రీ చేసి 48 గంటలలో రైతులకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గతంలో ఇష్టం వచ్చిన రైతులకి ముందుగా వడ్లు ఎగుమతి చేసారని,కొన్ని కేంద్రాలలో పై అధికారులకి చెప్పకుండా ఉప కేంద్రాలు ఏర్పాటు చేసారని, వడ్లు కొనుగోలు చేయకుండానే కొనుగోలు చేసినట్టు చూపించారని, బస్తాల తూకంలో తరుగులు తీశారని అలాంటి తప్పులు ఎవరైనా ఇప్పుడు చేస్తే వారిపై తప్పకుండ కఠినమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్టు ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు. రైతుల కొరకు కలెక్టరేట్ కార్యాలయం లో 24 %శ% 7 పని చేసేలా హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయటం జరుగుతుందని రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ సెంటర్ కి కాల్ చేసి తెలియపర్చాలని వెంటనే సమస్య ని పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లా అధికారులతో,ఆర్డీఓ లతో తహసీల్దార్ లతో, ఎంపిడిఓ లతో, పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసి అన్ని సెంటర్ లను ఆకస్మిక తనిఖీ లు చెపడతామని ఏమైనా అవకతకలు జరిగినట్టు తెలిస్తే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వి వి అప్పారావు, మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, జిల్లా సహకార అధికారి పద్మ,మెప్మా పిడి రేణుక,ఎ ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి,ఎ డి ఎం బెనర్జీ, పి ఎ సి ఎస్ అధికారులు, ఐకేపీ నిర్వాహకులు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల కక్కుర్తితో ఫీర్జాదిగూడలో ఆటవిక రాజ్యాన్ని తలపిస్తున్న పరిస్థితులు





**- మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజి ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి.**

అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో :

ప్రపంచం శరవేగంగా అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతుంటే మేడ్చల్ నియోజకవర్గం ఫీర్జాదిగూడా కార్పొరేషన్ మాత్రం కమిషన్ల కొరకు కక్కుర్తి పడి పూర్వం ఆటవిక సమాజంలో ఉన్నటువంటి విదంగా పారిశుద్యం, తాగు నీరు కలిసిన వాటిని ప్రజలు ఉపయోగించాల్సిన పరిస్థితి. పాలక అధికారుల అసమర్ధత నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ అధ్యక్షుడు ప్రబాకర్ రెడ్డి జిల్లా యువ మెర్చా అధ్యక్షుడు పవన్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు బాలరాజు గౌడ్ జైపాల్ రెడ్డితో కలిసి అయోధ్య నగర్, సుమా రెసిడెన్సీ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పాలకవర్గం, ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్న స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాం లో చేపట్టిన పనులు కమిషన్ల కొరకు అధికారులు నేతల మధ్య కొరవడిన సమన్వయం వల్ల వారు రోజు జీవితం దుర్భరంగా మారిన పరిస్థితి ఏర్పడింది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ పరిధిలో గతంలో భారాస నేతలుగా చెలామణి అయిన వారే నేడు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులుగా రూపాంతరం చెందినప్పటికీ పనితీరు మాత్రం నాసిరకంగానే ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా దాంబీకలు మాని సమస్యను త్వరితగతిన పూర్తి చేయాలని లేని యడల బిజెపి పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు, తదితర నాయకులు పాల్గొన్నారు.